క్లుప్తంగా

199 మంది టీచర్లకు నియామక పత్రాలు



జనగామ రూరల్: డీఎస్సీ–2024లో నియామకమైన 199 మంది ఉపాధ్యాయులు బుధవారం ఎల్బీస్టేడియంలో పత్రాలు అందుకోగా.. గురువారం డీఈఓ కార్యాలయంలో 178 మంది రిపోర్ట్ చేసినట్లు జిల్లా విద్యాధికారి రాము తెలిపారు. మిగతావారు శుక్రవారం తప్పనిసరిగా రిపోర్ట్ చేయాలన్నారు.

సన్మానం



స్టేషన్‌ఘన్‌పూర్: వరంగల్ మాజీ ఎంపీ, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్యను కాంగ్రెస్ పార్టీ ఘన్‌పూర్ నాయకులు గురువారం సన్మానించారు. పార్టీ మండల నాయకులు గట్టు కోటేశ్వర్, అంబటి కిషన్‌రాజ్, చింత ఎల్లయ్య, సింగపురం వెంకటయ్య, మాతంగి దేవయ్య, సాదం రాజయ్య, రాంచంద్రు, గట్టు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

టీచర్‌కు..



బచ్చన్నపేట: ఆలింపూర్ గ్రామంలో నూతన ఎస్జీటీ ఉపాధ్యాయురాలుగా ఎంపికైన తేలుకంటి సౌజన్యను పలువురు గ్రామస్తులు సన్మానించారు. మాజీ ఉప సర్పంచ్ కవిత, నాయకులు తిరుపతి, చింతల నర్సయ్య పాల్గొన్నారు.

డాక్టరేట్ గ్రహీతకు..




దేవరుప్పుల: అంగవైకల్యంతోపాటు అత్యంత పేదరికాన్ని జయించి ఇటీవల డాక్టరేట్ పట్టా పొందిన తరుణంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న చిలుమోజు నర్సింహాచారీ (దేవరుప్పుల) యూజీసీ చైర్మన్ మామిడాల జగదీష్‌చే గౌరవ సన్మానం పొందారు. బుధవారం హైదరాబాద్‌లోని చాకలి ఐలమ్మ తెలంగాణ విశ్వవిద్యాలయంలో 19వ స్నాతకోత్సవంలో హైయర్ ఎడ్యుకేషన్ చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి,యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ విజ్జులత, ప్రిన్సిపాల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం తదితరుల ద్వారా జ్ఞాపిక అందజేసి అభినందించారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

లింగాలఘణపురం: మండలంలోని వడిచర్లకు చెందిన వట్టిపల్లి వీరస్వామి (45) ఈ నెల 2న టేకు చెట్టు ఎక్కి ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై తీవ్రంగా గాయపడి హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు ఎస్సై శ్రావణ్‌కుమార్ తెలిపారు. మృతుడు వీరస్వామి ఎంగిపూల బతుకమ్మ రోజున పూల కోసం టేకు చెట్టు ఎక్కి పువ్వు తెంపుతుండగా కింద విద్యుత్ వైర్లు గమనించకపోవడంతో ప్రమాదవశాత్తు షాక్ తగిలి కింద పడ్డాడు. దీంతో నడుము విరిగి బలమైన గాయాలు కాగా వెంటనే హైదరాబాద్ తరలించారు. వారం రోజులుగా చికిత్స పొంది మృతి చెందాడు. అతనికి భార్య, ఇద్దరు కూతుర్లు, ఒక కుమారుడు ఉన్నారు.

ఎమ్మెల్యే శ్రీహరిని కలిసిన మార్కెట్ కమిటీ



స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్ వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ చైర్మన్ జూలుకుంట్ల లావణ్యశిరీష్‌రెడ్డి, వైస్ చైర్మన్ నూకల ఐలయ్యతో పాటు డైరెక్టర్లు గురువారం హనుమకొండలో స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమకు మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లుగా అవకాశం కల్పించినందుకు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కడియం చైర్మన్, వైస్ చైర్మన్‌ను శాలువాతో సన్మానించారు.

పరామర్శ

చిల్పూరు: లింగంపల్లికి చెందిన మట్ట రాజయ్య బుధవారం పొక్లెయినర్ ఢీ కొనడంతో తీవ్రంగా గాయపడగా చికిత్స నిమిత్తం హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. కాగా, గురువారం మాజీ సర్పంచ్ ఏదునూరి రవీందర్ ఆస్పత్రికి వెళ్లి అతడిని పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు.

జనగామ: 17వ వార్డులో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



నర్మెట: బతుకమ్మ ఆడుతున్న మహిళలు



స్టేషన్‌ఘన్‌పూర్: బతుకమ్మ ఆడుతున్న మహిళలు



అంబరాన్నంటిన సద్దుల సంబురం

సాక్షి నెట్‌వర్క్: పిత్రు అమావాస్య ఎంగిలి పూల బతుకమ్మతో ఆరంభమైన తెలంగాణ ఆడపడచులకు అత్యంత ప్రీతిపాత్రమైన బతుకమ్మ జిల్లా వ్యాప్తంగా 8 రోజులు తీరొక్క పూలతో గౌరమ్మగా పూజలందుకుని మహిళల ఆటపాటల కోలాటాల నడుమ సద్దుల బతుకమ్మగా గురువారం గంగమ్మ ఒడిని చేరుకుంది. దీంతో ఊరూ, వాడా సద్దుల సంబురం అంబరాన్నంటింది. పోయిరా బతుకమ్మ పోయిరావమ్మా పాడి పంటలనొసిగి, పిల్లా పాపలను సల్లంగా చూసి మల్లేడు మాచేత పూజలందుకోవమ్మా అంటూ సాగనంపిన ఆడపడచులు పప్పు, బెల్లం, పసుపు కుంకుమలతో వాయనాలు ఇచ్చి పుచుకున్నారు. ఎంగిలి పూలబతుకమ్మ రోజు, తిరిగి సద్దుల బతుకమ్మరోజు సాయంత్రం కురిసిన వర్షంతో వీధులన్నీ చిత్తడిగా మారి మహిళలను నిరుత్సాహపరిచింది. కాగా, చెరువులు, కుంటల వద్ద అధికారులు బతుకమ్మల నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేసి పర్యవేక్షించగా పోలీసులు బందోబస్తును నిర్వహించారు.



స్టేషన్‌ఘన్‌పూర్: శివునిపల్లి శివాలయంలో..



జనగామ: శ్రీ సాయి రెసిడెన్సీ కాలనీలో..

జనగామ: బచ్చన్నపేట మండల కేంద్రంలో..



రఘునాథపల్లి: ఇబ్రహీంపూర్‌లో..



జఫర్‌గఢ్ పెద్ద చెరువు వద్ద..



వృద్ధురాలు కమలమ్మ

బతుకమ్మతో దంపతులు



17వ వార్డులో అనిత, ఆమె కూతురు, బతుకమ్మలతో మహిళలు



బతుకమ్మ ఆడేందుకు వెళ్తున్న యువతులు



బచ్చన్నపేటలో..



జనగామ: బతుకమ్మ పేరుస్తున్న మహిళలు



చిల్పూరు: బతుకమ్మను పేరుస్తున్న మాజీ సర్పంచ్



దేవరుప్పుల: బంగారు ఆభరణాలతో అలంకరించిన బతుకమ్మ వద్ద బాలికలు



పాలకుర్తి టౌన్: బతుకమ్మతో సుమన



నర్మెట: వెల్దండలో..



కొడకండ్లలో..



చిల్పూరు: మల్కాపూర్‌లో..



కొడకండ్ల: మాలకుంటలో..



నర్మెట: బతుకమ్మలతో వెళ్తున్న మహిళలు



జనగామ: గణేశ్ స్ట్రీట్‌లో..



స్టేషన్‌ఘన్‌పూర్‌లో..



జనగామ: శ్రీనగర్ కాలనీలో..



జఫర్‌గఢ్ ఉప్పుగల్లులో..



లింగాలఘణపురం: పాత చెరువు వద్ద..



పాలకుర్తి టౌన్ పాలకుర్తిలో..



లింగాలఘణపురంలో..



రఘునాథపల్లిలో..



స్టేషన్‌ఘన్‌పూర్: వేడుకలను పరిశీలిస్తున్న డీసీపీ రాజమహేంద్రనాయక్

తరిగొప్పులలో..

జఫర్‌గఢ్: బతకమ్మ అడుతున్న మహిళలు

క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది



క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఎస్సై నవీన్‌కుమార్

చిల్పూరు: క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని ఎస్సై సిరిపురం నవీన్‌కుమార్ అన్నారు. మండలంలోని పల్లగుట్ట గ్రామంలో గురువారం పొట్లపల్లి చక్రధర్‌రావు స్మారక గ్రామ స్థాయి క్రికెట్ పోటీలను చిల్పూరు ఆలయ శాశ్వత అభివృద్ధి దాత, క్రీడల నిర్వాహకుడు పొట్లపల్లి శ్రీధర్‌రావు నిర్వహించగా ఎస్సై ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ముందుగా రతన్‌టాటా మృతి పట్ల ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు, పంచాయతీ కార్యదర్శి బాపు నాయక్, కారోబార్ వెంకట్రాజం, జీడి ఆనందం, మాజీ సర్పంచ్ బొట్టు చేరాలు, కొంతం బాబన్న, రత్నాకర్‌రెడ్డి, జీడీ జాన్, అశోక్‌పాల్, దార ఏసోబు, దార సతీష్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన సంపత్‌రెడ్డి స్మారక క్రీడలు

రాజవరంగ్రామంలో రాజవరం ప్రీమియర్ లీగ్ (ఆర్‌పీఎల్) సీజన్–2 దివంగత జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి స్మారక క్రికెట్ పోటీలను క్రీడల నిర్వాహకురాలు పాగాల సంజనారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా గురువారం సాయంత్రం ముగిసాయి. ఈ కార్యక్రమానికి ఎస్సై నవీన్‌కుమార్ హాజరై గెలుపొందిన టీంకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఇల్లందుల సుదర్శన్, నాయకులు జనగామ యాదగిరి, బత్తుల సూర్యనారాయణ, పాగాల వెంకట్‌రెడ్డి, పాగాల వైష్ణవీరెడ్డి, రంగు రవి, ఎడ్ల మహిపాల్, యాకూబ్, అసాద్, ఎడ్ల శ్రీను, ఎడ్ల ప్రశాంత్, రాజేష్, రాకేష్, విష్ణు,యాకూబ్, పింగిళి పుల్లారెడ్డి, గూడూరు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న శివకుమార్‌గౌడ్

బచ్చన్నపేట: మండలంలోని కొన్నె గ్రామంలో మృతి చెందిన తేలు నర్సయ్య కుటుంబ సభ్యులకు సామాజిక సేవా కర్త కోడూరి శివకుమార్‌గౌడ్ ఆర్థిక సాయం అందజేశారు. గురువారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి రూ.5వేలను అందించారు. సిద్ధిరాములు, రాంచంద్రయ్య, ఇస్తారి, శ్రీనివాస్, కిష్టయ్య, దశరథ, బైరయ్య, ఐలయ్య పాల్గొన్నారు.

మార్కెట్ పాలకవర్గంలో 'రఘునాథపల్లి'కి పెద్దపీట

● ఐదుగురు డైరెక్టర్లుగా నియామకం



గాదె రమేశ్

తోటకూరి రమేశ్

ఎండీ బాషుమియా

బంద కుమారస్వామి

రఘునాథపల్లి: జనగామ వ్యవసాయ మార్కెట్ పాలక వర్గంలో రఘునాథపల్లి మండలానికి పెద్ద పీట వేశారు. బుధవారం ప్రభుత్వం ప్రకటించిన మార్కెట్ కమిటీలో కాంగ్రెస్ కీలక నాయకులకు అదిష్టానం తగిన గుర్తింపు నిచ్చింది. ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సింగపురం ఇందిరలకు అత్యంత విదేయులుగా ఉన్న నాయకులకు మార్కెట్ కమిటీలో డైరెక్టర్ పోస్టులను ఖరారు చేసింది. మొదటి నుంచి కాంగ్రెస్‌లో పనిచేస్తున్న ఖిలాషాపూర్ గ్రామానికి చెందిన గాదె రమేశ్, కుర్చపల్లి గ్రామానికి చెందిన తోటకూరి రమేశ్, ఇటీవల కడియంతో కలిసి కాంగ్రెస్‌లో చేరిన రఘునాథపల్లికి చెందిన ఎండీ బాషు మియా, కోమల్ల గ్రామానికి చెందిన బంద కుమారస్వామిలకు డైరెక్టర్ల పదవులు వరించాయి. అలాగే మండలంలోని నిడిగొండ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, నిడిగొండ సొసైటీ చైర్మన్ గంగిడి నర్సింహారెడ్డిని డైరెక్టర్‌గా నామినేట్ చేశారు. గతంలో ఎప్పుడు లేని విదంగా రఘునాథపల్లి మండలానికి ఐదు డైరెక్టర్లు కేటాయించి ప్రాధాన్యత కల్పించారు.

రతన్ టాటాకు భారతరత్న ఇవ్వాలి

కొడకండ్ల: తన సంపాదనలో 60 శాతం చారిటీలకు ఇచ్చి రూ.వందల కోట్లతో దేశ సేవ చేసి లక్షల కుటుంబాలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పించిన రతన్ టాటాకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించాలని బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ ప్రతినిధులు అరుణ్‌గోపాల్, ప్రసన్నకుమార్, రాజేందర్, మమత, రవి, అక్బర్, సంధ్య కోరారు. రతన్ టాటా మృతి పట్ల వారు గురువారం సంతాపాన్ని వ్యక్తం చేస్తూ రతన్ టాటాకు భారత రత్న ఇవ్వడం ద్వారా ఎంతో మందికి స్ఫూర్తిదాయకమవుతుందని, ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని వారు కోరారు.

బాధ్యతల స్వీకరణ



స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్‌కు జంటపట్టణంగా ఉన్న శివునిపల్లి గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారిగా జిల్లా సీపీఓ(చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్) పాపయ్య గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివునిపల్లి గ్రామంలో నెలకొన్న సమస్యల్ని పరిష్కరించి సమగ్ర అభివృద్ధి చేసేలా శాయశక్తులా కృషి చేస్తానన్నారు. ప్రజలు ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. అనంతరం ప్రత్యేక అధికారి పాపయ్యను పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ ఆధ్వర్యంలో సన్మానించారు.

దుర్గాదేవికి ప్రత్యేక పూజలు

సాక్షి నెట్‌వర్క్: దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు జిల్లా వ్యాప్తంగా భక్తులు ఘనంగా నిర్వహిస్తున్నారు. గురువారం అమ్మవారి మండపాల వద్ద అర్చనలు, హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా దుర్గాదేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఆయా కార్యక్రమాల్లో ఉత్సవ కమిటీ సభ్యులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.



నర్మెట: హోమ క్రతువులో పాల్గొన్న దీక్షాస్వాములు



చిల్పూరు: పూజలో పాల్గొన్న రాజన్‌బాబు దంపతులు

స్టేషన్‌ఘన్‌పూర్: తాటికొండలో..

బచ్చన్నపేటలో..